పూర్ణా రిలీజ్
మాడరన్ థియేటర్స్ వారి
రాణి రంగమ్మ
తెలుగు
BALU BROS

★ నటీనటులు ★

సావిత్రి

యం. యన్. రాజమ్

అంగముత్తు

జెమిని గణేశన్

తంగవేలు

బాలసుబ్రహ్మణ్యం

★ రాణీ రంగమ్మ కథ ★

వర్తకముకోసమని మనదేశానికొచ్చిన ఇంగ్లీషు కంపెనీవారు దేశానికి ప్రభువులయ్యారు. ప్రజలను బానిసలనుచేశారు. ఆత్మాభిమానమున్న ప్రజలు అవకాశం దొరికినప్పుడల్లా ఎదురు తిరుగుతూనేవున్నారు.

నూటపబది సంవత్సరాలక్రితం......

ఒకనాడు కంపెనీ అధికారితో పేచీపెట్టుకుని, మాణిక్యం తప్పించుకునేందుకు, ప్రక్కనేవున్న మహేశ్వరి యింట్లో తలదాచుకునేందుకు పరుగెత్తాడు. మహేశ్వరినిచూచి ప్రేమించాడు.

మాణిక్యం తండ్రి ధర్మలింగం చాలా ద్రవ్యాశకలవాడు. సంబంధానికైతే వొప్పుకున్నాడుకాని, పెద్దయెత్తున కట్నాలూ, కానుకలూకోరాడు.

తన కూతురు సౌఖ్యంకొరకు తన సర్వస్వాన్నీ అర్పించేందుకు సిద్ధపడింది కాంతమ్మ, వివాహం జరిగింది.......

ఇదిచూచి ఓర్వలేని కొందరు మహేశ్వరి తల్లి శీలం మంచిదికాదని నిందవేశారు. పెళ్ళి పందిట్లోనే, ధర్మలింగం మహేశ్వరిని నిర్దాక్షిణ్యంగా వెళ్ళగొట్టాడు. తండ్రినెదిరించలేని మాణిక్యం అందుకు తలవంచాడు.

డబ్బుకాశపడి ధర్మలింగం మాణిక్యానికి రాధనే మరో అమ్మాయితో వివాహం చేశాడు.

తనభర్త తనను కాదనడని తల్లికినచ్చజెప్పి మహేశ్వరి మామగారింటికి వెళ్ళింది. కాని....మహేశ్వరి గాలికూడా తగిలేందుకు వొప్పుకోడు ధర్మలింగం. ఏదిఏమైనప్పటికి వెళ్ళవద్దనిమహేశ్వరికి రాధఅనేకవిధాలచెప్పింది.

తన భాగ్యమంతేనని కన్నీళ్లతో కదలిపోయింది మహేశ్వరి. ఈ దిగులుతో మంచంపట్టి కాంతమ్మ మరణించింది. బావురుమంది. మహేశ్వరి

ఒకనాడు ప్రక్కయింటి మంగతాయి డబ్బుకాశపడి మహేశ్వరిని ఒక జమిందారుకు అప్పగించేందుకు తీసుకువెల్తుంది. జమిందారు మనుషులు మహేశ్వరిని బంధించి తీసుకువెల్తుండగా విధివశాత్తు తప్పించుకున్న మహేశ్వరిని, స్వతంత్రకూట నాయకుడు మాయదేవుడు చూశాడు. ఆమె ధైర్యమునకు మెచ్చుకొని 'రాణి రంగమ్మ' అను పేరుతో, తమ కూటమునకు రాణిగా పట్టాభిషేకంచేశాడు.

భర్తసేవచేయడానికి నోచుకోని తను దేశసేవచెయ్యడానికి దీక్షవహించినది. నాటినుండి ఎచ్చటవిన్నా రాణి రంగమ్మపేరే. ప్రజలకు ఏ కష్టమొచ్చినా రాణి రంగమ్మ ఆదుకుంటున్నది. కంపెనీ సైన్యాలు ఈ రాణి పేరు చెపితే నిద్రపోయేవారుకాదు,

రాణి రంగమ్మను పట్టిస్తే రూ. 10000 లు బహుమానం ప్రకటించినది దొరతనం.

ఒకరోజు ధర్మలింగం పటేలు ప్రభుత్వానికి పంపిన వసూలు డబ్బు రూ 30000ను రాణి సైనికులు దోచుకున్నారు. శిస్తువసూలు డబ్బు చెల్లించకపోతే జైలుకు పంపుతామని ధర్మలింగానికి తాఖీదు పంపింది దొరతనం.

డబ్బుకొరకు మాణిక్యం తన మామవద్దకువస్తాడు. చిల్లిదమ్మిడీకూడా యివ్వనంటాడుమామ. డబ్బుతోపాటు కూతురినికూడా వుంచుకోమన్నాడు రాధ క్షమించమని వేడుకుంటుంది. కోపంతో కాలదన్ని వెళ్ళిపోతాడు మాణిక్యం-

ఏనాటికైనా తాను భర్తను తనపాదాలు పట్టించితీరుతానని ప్రతిజ్ఞ చేసింది రాధ.

రాణి రంగమ్మ రాధని తనతోనే తీసుకువెళ్ళింది. ఒకనాడు రాణి సైనికులు మాణిక్యాన్ని ఖైదుచేసి తీసుకువచ్చారు. రాణి రూ 30000 లు యిచ్చి మాణిక్యాన్నీ రాధనూ పంపుతుంది. ఆ డబ్బు యిచ్చినది తనభార్యే నని మాణిక్యానికి అప్పుడు తెలియదు. ఆ డబ్బు అప్పుగా మాత్రం తీసుకుంటున్నానని, తిరిగి చైత్రమాసం శుక్లపక్షం సప్తమినాటికి ఇచ్చివేస్తానని వెళ్ళిపోయాడు.

ధర్మలింగం డబ్బుకాశపడి రాణిరంగమ్మను పట్టిస్తానని దొరతనానికి మాటనిచ్చాడు. ఈ విషయం రాణి చారులు రాణికి తెలిపారు.

తను తప్పించుకునేందుకు అవకాశమున్నా తను దొరక్కపోతే తన మామ ప్రాణాలుకు హానిజరుగునని తనే బలియగుటకు నిశ్చయించుకుని ఒంటరిగా పడవలో వెళ్ళింది రాణి.

తదియ చంద్రుడు తెల్లనివెన్నెలలు కురిపిస్తున్నాడు. నది హోరుమని పారుతున్నది. యెచ్చటో దూరాన ఒక పడవ కనుపించుచున్నది, స్వతంత్ర బావుటా రెఫరెఫలాడుతున్నది. చివరకు ఇన్నిరోజులుగా ఎవరికొరకు తాను తపించినదో, ఆ భర్త వచ్చారుకాని...చుట్టూ తెల్లసైన్యం బారులు తీర్చి నిలిచింది. భర్తను కలుసుకున్నది మహేశ్వరి. కాని కొద్దిక్షణాలలో తను దొరతనానికి దొరకాలి. ఏమైనా తాను ఆత్మార్పణచేసేందుకు సిద్ధం. మహేశ్వరి అలా బలి అయ్యేందుకు ఒప్పుకోలేదు మాణిక్యం చివరిసారైనా ఆమెలో భాగాన్ని పంచుకుంటానన్నాడు. ఎలా ? అంతా అగమ్యం. పద్మవ్యూహంలావుంది. ?

మహేశ్వరి తప్పించుకున్నదా ? ధర్మలింగం ఏమయ్యాడు ? మహేశ్వరి తిరిగి భర్తతో అత్తవారింటికి వచ్చినదా ? ఈ సందేహాలు తీరాలంటే తరువాత కథ మా వెండితెరపై చూడండి.

—★ పా ట లు ★—

పాట: 1.

వేశ్య : చల్లివేయండి ... డబ్బులు
చల్లివేయండి... నా!
తళుకును చూస్తూ, కాసులు తీసి
చల్లివేయండి..!
పెట్టిపుట్టిన మారాజా! నా
పైన కరుణ చూపండి.. చేత
పసలేనట్టి ఆసామీలు
వచ్చినదారి పట్టండి

ఒకడు : కళావరు జాకీ మీదతురుపు
ఆఠీన్ రాణితో కట్టేస్తా

2వవాడు : తమ ఆఠీన్ రాణీ నీటుకుమురిసె
ఆసేవేస్తూ పట్టేస్తా!

వేశ్య : చీట్లాటలో పైకాన్నంతా
తుడిచివేస్తివా, మావ!... ఒక
చెల్లని కాసుచెయ్యని బావా
చల్లగవెళ్ళుము నీతోవ

పాట; 2.

రాధ : ఆకాశవీధిలో అనురాగ జలధిలో
కలలజాలాలు పన్ననేల
ఏకాంతముగావుండు ఆనందకాలమిదే
నేడు వృధాచేయనేల...
భామను కనరాదా!
పూబోటుల మన్మధుడా!
నాభావంకనుగొని
రావాలీ చరచరా!
మోహాన్ని దోచువాడా! ముక్కాలమరయువాడా
ముక్కుమూసుకొనే మహాముని వరా!
ఇలా..నిష్టచేయుకాలాన-పిల్లగాలివీచివస్తే!
నెత్తికన్ను తెరచి కాల్చివేస్తావో...!
మహిళలు లేరేని
సుఖమన్నదియెలేదు
విచారం కలిగెనూ
వికారం పుట్టేనూ
పాలపొంగు మేనుచూసె
జాలమేల చేయుట
భ్రమరమువలె తిరుగుతా!
పాటపాడి ఆడుతా
కాలదన్ని పోరాదండి
కొమ్మచేరవస్తే
చేరవచ్చెనే కొంచెం
కొసరవలెనండి

రాధ : ఏంమునివరా నిష్టముగిసెనా?
రోజా వెనకాల...
నా రాజా వచ్చేన!

సంతోషం ఎంతేనా
ఉంటుంది నాలోన.

డ్యూయెట్ సాంగ్: 3.

లింగమూర్తి: ఓరచూపు కన్నంత...ఒళ్లు
ఒళ్లంతా-మురిసేపులకింత అహహా
ముత్యాలు: అన్నగారికీ తెలిసేమాదిరి
అనరాదయ్యా మామయ్యా!.... ఇటు
అన్నచెవులో అరచెవుడు
లింగమూర్తి: ఆఁ! అరచెవిటివాడా!
ముత్యాలు: వూహుఁ!... అన్నచెవులో
కొంచెం అర్థమైందా నోట్లోతవుడు
లింగమూర్తి: వూఁ! తవుడవని పొట్టవని
జగదేవ్: పోరా! పోరా! మొద్దబ్బాయ్!
వండేస్తా నిను మామ్మాయి
ముత్యాలు: బెబ్బులి రాజావి వస్తె
దబ్బున మరులెఇస్తాను
పబ్బముతీర్చని గోలగాపలికి
సెబ్బరవిషయము తెలిపేశారే॥
లింగమూర్తి: ఆఁ వచ్చేశా!
జగదేవ్: మానంపోవుటా మరియాదా
మాట నోటుగా అన మోకు
లింగమూర్తి: మూటా ముల్లెలూ పుచ్చుకో
వడ్డిధనం - పన్నుధనం..

పిల్లా! ఇస్తానుగా
తళుకూ బెళుకులా అందాలవంటికి వొడ్డాణం
అడ్డిగలు-వుండే బ్రిహ్మాండమూ
ముత్యాలు: కళ్యాణకార్యము జరుగుటకై – అనువుగ
ధనముంటే కొంచెం పడేయండి
॥ఓర॥ లింగమూర్తి: ఆఁ పైకం కావాలిగదూ?
ముత్యాలు: అంతేగదూ మరి?
లింగమూర్తి: అయ్యో! ఇంపుగా ఇస్తా
ముత్యాలు: నేనూ చెంపమీదేస్తా
లింగమూర్తి: అమ్మయ్యో!
జగదేవ్: కన్నెపిల్లలా నాణ్యం దోచి
పాడునుచేయకు..
లింగమూర్తి: ఆఁ ఆఁ!
జగదేవ్: దేశపు ధర్మం దాటకు
॥పోరా॥ ముత్యాలు: నీతిమరచి యిక ద్రోహముచేయకు
నీదుప్రాణములు ముగిసేరా!
జగదేవ్॥ అది వొంటికి ఆపత్తు
ఒరేయ్! దూకరాదు హద్దు
జగదేవ్: నువ్వు బాగా నడచుకొందకే ఈగుద్దు
లింగమూర్తి: అబ్బా! అయ్యో! పొట్టలో కొట్టకండయ్యా!

డ్యూయెట్ సాంగ్: 4.

॥మానం॥ మాణిక్యం: కలలుతరించు విభావరిలో
కమ్మతెమ్మెర వీచినదే

ఆశ మనసున ఆడునే
ఆడుట కారణమేదో

మహేశ్వరి: కథలుమారె నామదిలోన
కళకళలా శుభసమయాన
వలపువీచిక తావులమురిసే
చెలియ తనివితీరె

మాణిక్యం అండ్ మహేశ్వరి: ఆశమనసున ఆడునే
అమరకావ్యమై పాడునే॥

డ్యూయెట్ సాంగ్: 5.

మహేశ్వరి: మనపై శపించె దైవం
ఎనలేని-వేదనవినుమా
కన్నీటికాలువ కనుమా

మాణిక్యం: చెలువే ఇలా వేరాయే
చెలిమీ శుభాంతమే కాదో
కనుపించే మార్గములేదో॥

మహేశ్వరి: చుక్కానిలేని ఆస-పెను
సుడిలో నశించిపోనా
మురిపాలు సంబరాలు
కలనైన తీరవేమో
సంధానిన సాగు ఓడ
ఇక చేరునా ఆ తీరం
సుఖజీవనం కడుదూరం

మాణిక్యం: చెలిలేదు జీవితాన
విరితావి వీడిపోయె
తలపోయు ఆశలన్నీ
ముగిసేను నీవురావా!
చేసేన నేను దోషం - ఇక
ఇక చేరునా ఆ తీరం - సుఖ
జీవనం కడుదూరం

కోరస్: 6.

జయం నొసగు దేవతా
శుభనొసగు దేవతా!
జయావిశుద్ధమైన జ్యోతియే
కాపాడెడి దేవీ! కాళికా!

మహేశ్వరి: హేమాతా! నాతల్లి
నీపాదం నమ్మినానమ్మా!
సత్యమునే లక్ష్యముగా-చేవనియ్యవే!
పరాశక్తియన నీవేకద-లోపమేమియు లేకుండ కామనం
తీర్చుచున్న అంబా కొలిచేమే దినం॥
స్వతంత్ర శూన్యదేశమే-మహాంధకార బంధురం
మామదని వెల్లివిరియు వెలుగువై-ఈవెత తీర్చవే-దేవతా!

మహేశ్వరి: హే భవానీ-లోకమాతా!
ఆశయాల విజయమీయగా
పరాశక్తియన నీవేకదా!

కోరస్: 7.

జగదేవ్ ముత్యాలు: శూరబొబ్బిలి-సీమందునా
చివురుకొమ్మా చేవేకదా ॥రామా॥

గగురుపొడిచే పోరాటమూ
కధవినంగా పుణ్యామయా ॥శూర॥

జగదేవ్ : పరదేశ ప్రభువులంతా-పేరంటే భయపడగా
పటాలపువీరులంతా-పడిపడి దండాలు పెట్ట రామా॥
ఆ పైలోకపు శూరులే... -బంగారు సీమలోనా
పచ్చిరక్తం చిందించగనో..-బాలకులై పుట్టారట

జగదేవ్ ముత్యాలు: దొరలలో దొర వెలమదొర-మనమన్నెదొర..వాని
తో సరియగునా బుస్సీదొర! రామా! ॥దొర॥

జగదేవ్ : టుప్పాకితోడవచ్చి-బేటికిబెదిరిస్తూ-కబురుచేసెనే బుస్సీదొర

ముత్యాలు: ఆకబురుచెప్పిన వేగులాళ్ళను-వెళ్ళగొట్టెను వెలమదొర ॥దొర॥

జగదేవ్ : సంధీకనిపగ....పారాలుతన్నుపట్టి ఖైదుచేయగా...ఏంటిచేసె?

ముత్యాలు: ఎవరు?...

జగదేవ్ : ధర్మారావు...ఏంటేచేసే?

ముత్యాలు: ఆంధ్రధర్మాన్ని పౌరుషమ్ముల
గరిమనెచూపె వెలమదొర ॥దొర॥

జగదేవ్ : మన్యాల చక్రవర్తి-ఎనలేని వెలమదొర
పోరాడగా తలపెట్టాడయా, వాని-చుట్టాలు కూడవచ్చిరి

కోరస్: కోటతనువుపోతేను విడువమనిరి

ముత్యాలు: కోటలోని భేరిస్త్రీలు లేచి వచ్చిరి

జగదేవ్ : లేచి.. కత్తి, ఈటె, బల్లెములు పట్టుకొనిరి..

ముత్యాలు: బలంచాటి స్త్రీలు లోని కోటకొమ్ముకాచిరి...

జగదేవ్ : అదిపరికిస్తూ ఫ్రెంచివాడు బెంగపడెను

ముత్యాలు: ఫ్రెంచివాడిసేన అప్పుడు కొంచెమాయెను
వాడుబెంగపడి మందుగుండుతో వేటలాడినాడే
మనిషి వేటలాడినాడే-వాడువేటలాడినాడే...

జగదేవ్ : మిన్నువిరిగెనో-భూమిపగిలెనో-యుద్ధములో కోటప
అయ్యో! వీరులకొచ్చె మరణమ్ము

ముత్యాలు: కోటలోపలి మగువలందరు-ఉరినిపోసుకొనిరి
విధిచే...వురిని పోసుకొనిరి-కొందరు...గొంతుకోసుకొనిరి

జగదేవ్ : పోడుటకన్నా యుద్ధములోపల-మరణమైనమేలు...
పగవారికి చిక్కుట తెనుగుచరితలో-జరగబోదు విపుడు

ముత్యాలు: జగమేలే మన రంగారాయుడు
బొబ్బిలి పులి మన తాంధ్రపాపడు
విజయనగరపు వీరుడు రాజు
తెనుగురాజులే నేలకూలిరి
ఐకమత్యం లేదయ్యో! అయ్యో! ఇదిఏల? మన
ఆంధ్రవీరులు బలిఅయినారయ్యో! ఇదిఏల
మచ్చరమన్నది మంచిదికాదు-కోడిపందెమె కోటనుగూల్చె
పరాసువాళ్ళ మాయలజిక్కి-మరణదేవత పాలనుబడిరి

కోరస్ ఐకమత్యంలేదయ్యో! అయ్యో ఇదిఏల? మన...
ఆంధ్రవీరులు బలిఅయినారయ్యో! ఇదిఏల?

కోరస్: 8.

ముత్యాలు: వొచ్చినది నీ జనులే-సత్తెమున్న పోలేరమ్మా
ఇతరులు : సత్తెమున్న పోలేరమ్మా సత్తెమున్న పోలేరమ్మా
నువ్ మహిమా చూపవమ్మే-జాతరచేయమని ,,
కనుచాటు పోవలదే - పండుగలు, పానకమూ ,,
ఫలితమ్ము మనకెరిక-కనరారో తనవారె ,,
నీమహిమ చూపవమ్మో-తోవుందె బయలెల్లు ,,
కోవిల్లో కొలువుండు-మా వీధుల సాగుచుండు ,,
పదవేల వేగిరాన ,,

సాంగ్: 9.

నాటిరోజు ఏలరాదో-కోరుకొనినా శోభతోను
గోముతీరా వుండురోజు ॥నాటి॥
వుదయముకాదో-తెరువులేదో-దేవత కరుణచె తెలవారె
[illegible]కరించుతూ వారూనేనూ-పూలమార్గమున నడిచివెళ్లుటకు ॥నాటి॥
ఎదలో ధరించి, ఎపుడూ తలంచే-వారిపాదములు వరించి
నోచుచున్న నోముచేత-హృదయమందె మెదలుఆశ వెన్నెలగు ॥నాటి॥
వరదవాగులా వెతలు రేగ-వెల్లువలో మనసుమునిగె
ఇంక వేకువ భానుడుతోచి-ఇంపుమీరుతూ మురసె ॥నాటి॥

కోరస్: 10.

జనక జనక జింజనకడి - జనకజనక జింటాన్
శతృవై నగానీ చిక్కనేని
సత్కారమే చూపు జాతిమాగి అవును
కొల్లగొట్టగా మాదు ఎల్ల దాటివచ్చు
క్రూరాత్ముల శిక్షించు గొప్పరాణి తన
విజపౌరులను కాచు మంచిరాణి॥
మధ్యాహ్న సూర్యుండు వనితలా మారెనన
కయ్యాన శూరాగ్రణీ ! ఊరాణి
వయ్యారి లలనామణి॥
మంచితనం పాలిటిమడుగుమల్లె-చెడ్డ
పన్లుచేయు గుంపులకు పిడుగుమల్లే
త్యాగముల దీవెనలు పూలనగా, కంబు
కంఠాన అమరిన వనమాల
పోరాడువైరివా మన్నిచం
శౌర్యమందు పేదవా కోపించం;
శతృవులు తిరిగి పోరాడగా రాణి
చిత్రవధ వధియించు వీరాంగన.

మంగళం

శ్రీ పద్మనాభ, విజయవాడ-2.